జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ఆదివారం | 20-07-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 222 పేజీలు: 4 వెల : రూ.7

### పర్యాటక ప్రాంతాల అభివృద్ధితో..

# గ్రామాల ఆర్థిక వృద్ధి

## -పూలకొండను తీర్చిదిద్దుతా
## - కలెక్టర్ స్వప్నిల్ దినకర్



**హిరమండలం, జులై 19(వార్త):** పర్యాటక ప్రాంతాలు అభివృద్ధి చేయడం ద్వారా సమీప గ్రామాల అభివృద్ధి, గ్రామీణ కుటుంబాలకు ఆదాయం పెరగడం సాధ్యమని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండకర్ తెలిపారు. శనివారం లోకొండ పంచాయతీ పరిధిలోని పూలకొండ, గుడియాపాడు, వంశధార రిజర్వాయర్, ఉద్దానం తాగునీటి ప్రాజెక్ట్ పరిసరాలను ఆయన పరిశీలించారు. స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు పడాల భూదేవి, డాక్టర్ పోతురాజు శ్రీధర్‌ల సారథ్యంలో కలెక్టర్ పూలకొండ ప్రాంతాన్ని పర్యాటక స్థలంగా మార్చే అవకాశం ఉందా అనే దానిపై సవివరంగా పరిశీలించారు. నీటి వనరులు, సుందరమైన ప్రకృతి దృశ్యాలు, పర్యాటకులను ఆకర్షించే ప్రదేశాలను ఎలా అభివృద్ధి చేయాలో అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. శ్రీముఖలింగం, శ్రీకూర్మ, వంశధార రిజర్వాయర్ వంటి ఇప్పటికే ఉన్న పర్యాటక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

పూలకొండలో మౌలిక వసతులు కల్పిస్తే పర్యాటకులకు మరింత అనుకూలంగా ఉంటుందని కలెక్టర్ అన్నారు. గిరిజనుల సాంప్రదాయ వంటకాలను, స్థానిక పంటలను పర్యాటకుల ముందుకు తీసుకురావడం ద్వారా వారి ఆదాయం పెరగవచ్చని సూచించారు. గుడియాపాడు పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థుల సౌకర్యాలు, ఇటీవల ప్రభుత్వం అందజేసిన కిట్లను పరిశీలించారు. అలాగే వైద్య, రవాణా సదుపాయాలపై గిరిజనుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. గిరిజనులు ఈ ఏడాది ఇప్పటి వరకు దోమతెరలు పంపిణీ చేయలేదని, కొంతమంది రైతులకు పోడు పట్టాలు అందలేదని, గుడియాపాడు గ్రామంలోని నేల బావి మరమ్మతు చేయలేదని, రహదారి సౌకర్యం దయనీయంగా ఉందని, విద్యుత్ సమస్యలు ఉన్నాయని ఫిర్యాదు చేశారు. వీటిని త్వరగా పరిష్కరించేందుకు స్థానిక అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం గోడియాపాడు సమీపంలోని హిల్ స్పాట్‌ను కూడా పరిశీలించిన కలెక్టర్, ఈ ప్రాంతాలను అభివృద్ధి చేస్తే గిరిజన యువతకు పర్యాటక రంగంలో శిక్షణ ఇవ్వడం ద్వారా వారి ఆర్థిక స్థితి మెరుగుపడుతుంది అన్నారు. ఈ పర్యటనలో ట్రైనీ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, తహసీల్దార్ హనుమంతరావు, ఎంపీడీవో కాళీ ప్రసాద్, ఏపీవో శ్రీనివాస్, ఏపీఎం సాయిలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో గోవిందరావు, మహిళా సంఘ సభ్యులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

### వైసీపీ నేత హత్య కేసులో ..

# ఎనిమిది మంది అరెస్టు

## -భార్యాభర్తల గొడవలో తల దూర్చడంతోనే హత్య
## -రాజకీయ కోణం లేదు -ఏఎస్పీ కేవీ రమణ స్పష్టీకరణ



**ఎచ్చెర్ల, జులై 19(వార్త):** ఎచ్చెర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 11న మధ్యాహ్నం 2.30 గం.ల సమయంలో జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు, కొయిరాల జంక్షన్ ఫరీదుపేట వద్ద జరిగిన వైసీపీ నేత సత్తారు గోపి హత్య కేసులో ఎనిమిది మందిని అరెస్టు చేసి నట్లు అదనపు ఎస్పీ కేవీ రమణ తెలిపారు. శనివారం ఆయన జిల్లా పోలీసు కార్యాల యంలో విలేఖరుల ఎదుట నిందితులను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భార్యాభర్తల మధ్య గొడవలో హతుడు సత్తారు గోపి తల దూర్చడంతో హత్యకు గురయ్యాడని తెలిపారు. ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాకుళం టౌన్ డీఎస్పీ వివేకానంద ఆధ్వర్యంలో జే.ఆర్.పురం సీఐ ఎం.అవతారం పర్యవేక్షణ లో మూడు ప్రత్యేక బృందాలతో హంతకుల కోసం గాలించగా, శనివారం ఎస్.ఎం.పురం గ్రామానికి చెందిన పొలాల్లో పట్టుబడ్డారన్నారు. నేరం చేసినట్లుగా అంగీకరించారని తెలిపారు. వీరిని అరెస్టు చేసి, కోర్టులో రిమాండ్ నిమిత్తం హాజరు పరిచినట్లు అదనపు ఎస్పీ వెల్లడించారు. సమావేశంలో శ్రీకాకుళం టౌన్ డీఎస్పీ వివేకానంద, సీఐలు ఎం.అవతారం ఇమ్మానియేల్ రాజు, ఎస్సైలు సందీప్ కుమార్ బాలరాజు, లక్ష్మణరావు పాల్గొన్నారు.

### ప్రతిభకు ప్రశంస

ఈ కేసు దర్యాప్తులో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరిచిన శ్రీకాకుళం టౌన్ డీఎస్పీ వివేకానంద, సీఐ ఎం.అవతారం, ఎస్ఐలు సందీప్‌కుమార్ బాలరాజు, లక్ష్మణరావు, చిరంజీవి, పోలీసు సిబ్బందిని ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

### రైతులకు ఎరువుల

# కొరత రానివొద్దు

## -మంత్రి అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, జులై 19(వార్త):** రైతులకు ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. నిమ్మాడలోని తర క్యాంప్ కార్యాలయంలో శనివారం వ్యవసాయ శాఖ అధికారులతో జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, జిల్లాలో ఏ ఒక్క రైతు కూడా ఎరువులు అందడం లేదని ఫిర్యాదు చేయ కూడదని స్పష్టం చేశారు. రైతు సేవా కేంద్రాలలో తగినన్ని నిల్వలు ఉండేలా వెంటనే చర్యలు తీసుకోవాలని సూచిం చారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. శివారు ప్రాంత రైతులకు సాగు నీరు అందించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, కాలువల్లో పూడికతీత పనులు వేగవంతం చేయాలని ఇరిగేషన్ అధికారులకు ఆదే శించారు. అవసరమైతే తాత్కాలిక సిబ్బందిని నియమించి పిచ్చిమొక్కలను తొలగించాలన్నారు. చెరువుల్లో నీటి నిల్వలను పెంచేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు.

అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి అచ్చెన్నాయుడు, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఫోన్‌లోనే ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో అధికారులు ఆర్.అప్పారావు, శ్రీనివాసరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# కొత్తా దొంగలండి..!

## -విద్యుత్ వైర్లు దొంగతనం -రైతుల పొలాల్లోని ట్రాన్స్‌ఫార్మర్లే లక్ష్యం

**దొంగతనానికి కాదేది అనర్హమని అనుకున్నారేమో.. ఏకంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలోని రాగి వైర్లను దొంగిలించేస్తున్నారు కొందరు ప్రబుద్ధులు. ఈ ప్రాంతానికి ఈ విధమైన దొంగలు కొత్త కావడంతో బాధితులు కొత్త దొంగ లొచ్చారని చెవులు కొరుకుంటున్నారు. ట్రాన్స్‌ఫార్మర్లలో హైఓల్టేజీ విద్యుత్ ప్రవహిస్తుంది. కానీ చాకచక్యంగా విద్యుత్ లైన్ కట్ చేసి, ట్రాన్స్‌ఫార్మర్లలోని వైర్లను దొంగి లించుకుపోతున్నారు. రైతుల పొలాలకు ఉచిత విద్యుత్ అందించే ట్రాన్స్‌ఫార్మర్లే వీరు లక్ష్యం చేసుకుని, దొంగతనా లకు పాల్పడుతున్నారు. అసలే వర్షాల్లేక రైతులు అల్లాడు తున్నారు. విద్యుత్ పై ఆధారపడి, లక్షలాది రూపాయల వ్యయంతో తవ్వించుకున్న బోర్లు నుంచి వచ్చే నీరుతో ప్రస్తు తానికి వరి ఆకును బతికించుకుంటున్నారు. ఈ తరుణంలో దొంగలు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.**

(మందస)

మందస మండలంలోని కొత్తకమలాపురం, బాలిగాం సమీపంలో ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్ పైన ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులు ఉదయం పొలా నికి వెళ్లి చూసేసరికి హైవేకు ఆనుకొని, విద్యుత్తు కనెక్షన్లు కోసం ఏర్పాటు



చేసిన ట్రాన్స్‌ఫార్మర్ దుండగులు ధ్వంసం చేసి, దాని లోపల ఉన్న రాగి కోయిల్, విలువైన సామగ్రిని దోచుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న రైతులు మండల విద్యుత్ శాఖాధికారులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలా నికి విద్యుత్ శాఖ సిబ్బంది వచ్చి తనిఖీ చేశారు. విద్యుత్ శాఖ ఏఈ ఎల్.యోగేశ్వరరావు స్పందించి, పోలీసులకు రైతుల తరఫున ఫిర్యాదు చేశారు. పోలీసులు దొంగలను పట్టుకుని, భవిష్యత్తులో ఇలాంటి దొంగతనాలు జరగ కుండా చూడాలని రైతులు కోరారు. విద్యుత్ శాఖ తక్షణం ట్రాన్స్‌ఫార్మర్‌ని తిరిగి పెట్టాలని, పంటలను కాపాడాలని బాధిత రైతులు బొంగి వెంకయ్య, బొంగి సీతారాం, భావన సాంబమూర్తి, సేపాన నారాయణ, కొండియా నారాయణ స్వామి కోరారు. సకాలంలో వర్షం పడకపోవడంతో రైతుల చాలా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ సమయంలో ఈ దొంగల బెడదతో ఇక్కట్టు తప్పడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి దొంగతనాలు జరగకుండా అధికారులు రక్షణ కల్పించాలని వారు కోరారు.

## విద్యార్థుల సమగ్రాభివృద్ధికి తోడ్పడాలి



**టెక్కలి, జులై 19(వార్త):** విద్యార్థుల సమగ్రాభివృద్ధికి క్లస్టర్ పాఠశాలల సమావేశాలు వేదిక కావాలని టెక్కలి మండల విద్యాశాఖాధికారి చిన్నారావు అన్నారు. శనివారం నర్శింగపల్లి క్లస్టర్ పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులకు ఇచ్చిన కరదీపికలను విద్యాసంవత్సరం చివరి వరకు సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. విద్యార్థులకు ఇవ్వనున్న ఎస్సెస్మెంట్ పుస్తకాలను పూర్తి స్థాయిలో వినియోగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నర్శింగపల్లి క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు గణపతిరావు, బూరగాం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.హరిప్రసన్న, వివిధ పాఠశాలల, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు, సబ్జెక్టు టీచర్లు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**-నెరవేరుతున్న చంద్రబాబు హామీలు**
**-పలాస ఎంఎల్ఏ గౌతు శిరీష**



**మందస, జులై 19(వార్త):** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందివ్వడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పలాస ఎంఎల్ఏ గౌతు శిరీష అన్నారు. మందస మండలంలోని బైరి సారంగపురం గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలు నెరవేర్చడం జరుగుతోందన్నారు. రాష్ట్ర పరిపాలన గాడిలో పెడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సీఎం చంద్రబాబు హామీలను నెరవేరుస్తున్నారన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులపై ఆరా తీశారు. రాబోయే పథకాల గూర్చి వివరించారు. సీఎం చంద్రబాబు పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు కొనసాగుతుందని కొనియాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అభివృద్ధి,సంక్షేమాలకు సమ ప్రాధాన్యత కల్పిస్తూ కూటమి ప్రభుత్వ పరిపాలన కార్యక్రమంలో రాష్ట్రంలో కొనసాగుతుందన్నారు. నియోజకవర్గ పరిశీలకుడు చౌదరి బాబ్జీ, తెలుగుదేశం పార్టీ మందస మండల అధ్యక్షుడు భావన దుర్యోధన, రట్టి లింగరాజు, దాసరి తాతారావు, బాలిగాం, మందస పీఏసీఎస్ అధ్యక్షులు లబ్బ రుద్రయ్య, తమరియా భాస్కరరావు, స్థానిక నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు ఛత్రపురం వద్ద గల జెన్నచెరువు బట్టి పనులను ప్రారంభించారు.

## ఎన్ఈఆర్ కార్యాలయంలో మంత్రి కొల్లు



**రణస్థలం, జులై 19(వార్త):** శ్రీకాకుళం జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర రణస్థలంలోని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు శిబిర కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు మంత్రిని సాదరంగా ఆహ్వా నించారు. ఎమ్మెల్యే స్థానిక నాయకులు, కార్యకర్తలను ఒక్కొక్కరుగా మంత్రికి పరిచయం చేశారు. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర అందరితో స్నేహపూర్వ కంగా మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు ఎమ్మెల్యే ఈశ్వరరావు పనితీరుతో సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి పట్ల ఆయన కృషి ప్రశంసనీయం అని కొనియాడారు. మంత్రి స్థానిక నాయకులతో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల స్పందన, అమలు స్థితిగతులను సమీక్షించారు.

## హరిపురంలో పేరెంట్స్, టీచర్ల సమావేశం



**మందస, జులై 19(వార్త):** మందస మండలంలోని హరిపురం ఉన్నత పాఠశాల ప్లస్ లో నిర్వహించిన పేరెంట్స్, టీచర్ల మెగా సమావేశం(2.0) జరి గింది. విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై, విద్యార్థుల విద్యాబుద్ధులు ప్రగతిపై ఉపాధ్యాయులతో చర్చించి సంతృప్తి వ్యక్తపరిచినారు. హరిపురం ఉన్నత పాఠ శాల ప్లస్ ప్రధానోపాధ్యాయుల బొడ్డేపల్లి గోపీచంద్ అధ్యక్షతన నిర్వహించారు. పంచాయతీ సర్పంచ్ జె.పురుషోత్తం, టీడీపీ మండల అధ్యక్షుడు భావన దుర్యో ధన, హరిపురం మాజీ ఎంపీటీసీ బైరిశెట్టి గున్నయ్య, సామాజిక కార్యకర్త కొర్ల కన్నారావు, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ కొంచాడ సురేష్ కుమార్, వైస్ చైర్మన్ హైమావతి, అభివృద్ధి కమిటీ సభ్యులు మట్ట ఖగేశ్వరరావు, జి.శ్రీరాములు, సింగపురం వెంకట్, కొట్ర వైకుంఠరావు, ఆనల అప్పన్న, ఆనల భాస్కరరావు, కనగల తేజేశ్వరరావు, నల్ల హడ్డి, నల్ల విలాసిని, గున్న మురళి హాజరయ్యారు. పాఠశాల ఇంచార్జ్ హెడ్మాస్టర్ ఎల్.సాంబమూర్తి, పాఠశాల స్టాఫ్ సెక్రటరీ రవీంద్రరావు, ఇంటర్ మీడియట్ ఇంచార్జి జి.బాబు, కె.తేజేశ్వరరావు, కృష్ణారావు హాజరై సమావేశం విజయవంతం చేసినందుకు అభినందనలు తెలిపారు.

# ప్లాస్టిక్ రహిత పురపాలక సంఘంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



**పలాస, జులై 19(వార్త):** ప్లాస్టిక్ రహిత పురపాలక సంఘంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యమని పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర పథకం కింద పట్టణాలు, కార్యాలయాలు ను శుభ్రపరిచే పథకంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారము ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు కోరారు. అందులో భాగంగా శనివారంప్లాస్టిక్ రహిత కార్యాలయాలుగా చూడమని ఆదేశించి యున్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుటకు రాత్రి పగలు కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికులను ప్రోత్సహించే పనిలో భాగంగా పారిశుధ్య కార్మికులను సత్కరించాలని ఆదేశించి ఉన్నందున, ఈ ఆదేశాల మేరకు శనివారం పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం ఆదేశాల ప్రకారము ప్రతి మూడవ శనివారము పట్టణాలతో పాటు కార్యాలయాలను కూడా పరిశుభ్రంగా ఉంచే పనిలో భాగంగా పురపాలక సంఘంలోని అన్ని సచివాలయాలను, మున్సిపల్ కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచి పౌరులకు ఒక ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా పురపాలక సంఘం లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు యొక్క పనితనాన్ని కొనియాడారు. పురపాలక సంఘంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు కంప్లైంట్ వచ్చిన వెంటనే హాజరై ఆ సమస్యను పరిష్కరించే దిశగా ఉండాలని సూచించారు. పురపాలక సంఘాన్ని ప్లాస్టిక్ రహిత పురపాలక సంఘంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్క పౌరుడు కూడా సహకరించి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడానికి సహకరించవలసిందిగా కోరారు. ప్రతిరోజు ఉదయం వార్డులలో తిరుగుతూ పారిశుధ్య సమస్యలను, పట్టణ అభివృద్ధికి సహకరించే వివిధ అడ్డంకులను తొలగించే పనిలో నిమగ్నమై ఉన్న కమిషనర్ నడిపేన రామారావుని ప్రత్యేకంగా అభినందించారు. పురపాలక సంఘంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను చైర్మన్, కమిషనర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సవర సోమేశ్వరరావు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, సచివాలయ శానిటేషన్ సెక్రటరీలు, మెప్మా సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు బానిస కావొద్దు




**సంతబొమ్మాళి, జులై 19(వార్త):** మాదకద్రవ్యాలకు యువతతో పాటు, ప్రజలు బానిస కావొద్దని సంతబొమ్మాళి ఎస్సై వై. సింహాచలం అన్నారు. శనివారం రాత్రి మండలంలో శివరాంపురం గ్రామంలో పోలీసు సంకల్పం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గంజాయి, మత్తుమందులు, డ్రగ్స్ వంటివి రవాణా జరిగినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. అలాగే శక్తి యాప్ స్మార్ట్ ఫోన్లో డౌన్లోడ్ చేసి, రిజిస్టర్ కావాలని అవగాహన కలిగించారు. అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ నుంచి నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. ప్రయాణాలు చేసేటప్పుడు రహదారి భద్రత నియమాలు తూచా తప్పకుండా పాటించాలని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలియజేశారు. పోలీసు సిబ్బంది మురళి, నెహ్రూ యొవ కేంద్రం వాలంటీర్ మధు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## పశు మాంసం పట్టివేత






**మందస, జులై 19(వార్త):** మందస మండలంలోని జాతీయ రహదారిపై పోలీసులు తనిఖీల్లో భారీగా పశు మాంసం పట్టుబడింది. మందస ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై బిన్నళమదనాపురం సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా.. అనుమాన స్పదంగా కోల్‌కతా నుంచి విశాఖపట్నం వెళ్తున్న వాహనాన్ని ఆపి, క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఏపీ39 టీఎఫ్ 5106 అనే వాహనంలో సుమారు 5టన్నుల పశు మాంసం రవాణా అవుతున్నట్టు గుర్తించారు. కంటైనర్ తెరవడానికి పోలీసులు నానా ఇబ్బందులు పడ్డారు. చివరకు తలుపులు తెరవడంతో గుట్టు రట్టయింది. డ్రైవర్ రాజమండ్రికి చెందిన వెంకన్నగా పోలీసులు గుర్తించారు. ఎస్ఐ కృష్ణప్రసాద్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. కానిస్టేబుల్ కె.ఢిల్లేశ్వరరావు కూడా ఉన్నారు.

## ఐదుగురు పేకాటరాయుళ్లకు జైలుశిక్ష

**శ్రీకాకుళం, జులై 19(వార్త):** శ్రీకాకుళం 1వ పట్టణ పోలీసు స్టేషన్ పరిధి, జిల్లా పరిషత్ ఎదురుగా కామేశ్వరి కళ్యాణమండపం వెనుక వైపు ఉన్న బోను గోవింద ఇంటి ముందు బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్నారన్న సమాచా రం పోలీసులు దాడి చేయగా, బోను గోవింద, బలగ ప్రసాద్, షేక్ కభీర్ ఆలీ, మచ్చ మోహన కృష్ణ, మొకర రాజశేఖర్ పట్టుబడ్డారు. వీరి నుంచి రూ. 46,970, సెల్ ఫోన్లు 5 సీజ్ చేసి కోర్టులో ప్రవేశపెట్టగా, మెజిస్ట్రేట్ శివరామ కృష్ణ నెల రోజుల పాటు జైలు శిక్ష విధించారు.



# విలువలతో కూడిన జర్నలిజం అవసరం

**- జాప్ రాష్ట్ర అధ్యక్షులు రవితేజ**

**శ్రీకాకుళం, జులై 19(వార్త):** ప్రస్తుత సమాజంలో విలువలతో కూడిన జర్నలిజం అవసరమని జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రబాబు (రవితేజ) అన్నారు. నగరంలోని ఎన్జీవో హెూంలో శుక్రవారం జాప్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నిజాలను ప్రతిబింబించేలా, సమాజాభివృద్ధిని కాంక్షించేలా పత్రికలు ఉండాలని అన్నారు. జర్నలిస్టులపై విమర్శలు రావడం సహజమని ఆత్మ విమర్శ చేసుకోవాలని చెప్పారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్యన్నారాయణ మాట్లాడుతూ జాప్ సేవలు కొనసాగాలని, శ్రీకాకుళం జిల్లా జాప్ సేవలు మరింతగా విస్తృతం చేయాలని ఆకాంక్షించారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంక్యాన వేణుగోపాలరావు, జేఏసీ చైర్మన్ శాసపు జోగినాయుడు.. శ్రీకాకుళం జిల్లాలో జాప్ సేవలను శ్లాగించారు..అనంతరం శ్రీకాకుళం జిల్లా నూతన కమిటీని ప్రకటించారు..

జిల్లా అధ్యక్షునిగా జి.షణ్ముఖరావు, ప్రధాన కార్యదర్శులుగా సతీష్, గంజి ఎజ్రా ఆర్గనైజింగ్ సెక్రటరీగా టెంక శ్రీనివాస్, ట్రెజరర్‌గా పక్కి. వేణుగోపాలరావు, వైస్ ప్రెసిడెంట్లుగా నలుగురు, సెక్రటరీలుగా నలుగురు, జాయింట్ సెక్రటరీలుగా నలు గురిని, 40 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.




జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## పీ4తో పేదల జీవితాల్లో వెలుగులు

**ఇచ్ఛాపురం, జులై 19(వార్త):** పబ్లిక్ ప్రయివేటు పీపుల్ పార్ధనర్ షిప్ (పి 4) పై 9,10,14, 15 వార్డుల సచివా లయా పరిధిలో అవగాహన కల్పించారు. ఈ విధానం తో పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయని ప్రతినిధులు అన్నారు. స్వయం శక్తి సంఘ సభ్యుల కు అవగాహన కల్పించారు. 9, 10 వ వార్డు ఇంచార్జిలు కృష్ణయ, జానీ, కౌన్సి లర్లు జగన్,తేజ, అడ్మిన్ ప్రియాంక, జనసేన నేత రొకళ్ల భాస్కర్, పట్టణ తెలుగుదేశం కార్యదర్శి నందిగాం కోటి, 14వార్డు ఇన్చార్జి నందికి జానీ.అడ్మిన్ షేక్ జీనాత్, హుస్సేన్ పాల్గొన్నారు.





## మంత్రి కొల్లును కలిసిన సూరిబాబు

**శ్రీకాకుళం, జులై 19(వార్త):** శ్రీకాకుళం జిల్లా పర్యటన కు ఈ రోజు విచ్చేసిన రాష్ట్ర ఎక్సైజ్ అండ్ మైన్స్ మినిస్టర్ కొల్లు రవీంద్ర గారిని రాష్ట్ర జంగం సాధికారిక డైరెక్టర్ విభూతి సూరి బాబు,టిడిపి బీసీ సంఘం అధ్యక్షుడు కలగ జగదీష్ తో కలిసి మర్యాదపూర్వకం గా పెద్దపాడు గ్రామం లో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కి పూల మాల వేసి ఘనంగా సన్మానం చేశారు.అనంతరం స్థానిక 31 డివిజన్ లో జరుగుతున్న అభివృధి కార్యక్రమాలను సూరిబాబు వివరించగా ఆయన ప్రశంసించారు. ,, కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, అభివృద్ధి కార్యక్రమాలు ను వివరించాలని మంత్రి సూచించారు.అంతకు ముందు పెద్దపాడు లో నీ అమ్మవారిని దర్శించి కొన్నారు.కార్యక్రమం లో స్థానిక నాయకులు శంకర్రావు, సుభాష్, రమేష్,, శివ చరణ్,విజయ్,కృష్ణ, గడ్డెన్న తదితరులు ఉన్నారు.

## పెద్ద తామరపల్లి ఉపాధ్యాయుడికి బెస్ట్ క్రియేటివ్ ఆర్ట్ అవార్డు



**టెక్కలి, జులై 19(వార్త):** నందిగాం మండలం పెద్ద తామరపల్లి ఉన్నత పాఠ శాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడు మార్పు నారాయణమూర్తికి రాజమండ్రికి చెందిన క్రియేటివ్ హార్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన జాతీయస్థాయి చిత్రలేఖన పోటీ ల్లో బెస్ట్ క్రియేటివ్ ఆర్టిస్ట్ అవార్డు వరించింది. ఈ మేరకు నారాయణమూర్తికి క్రియేటివ్ ఆర్ట్స్ అధినేత అంజి ఆకొండి నుంచి సమాచారం అందింది. ఈ పోటీ మన ప్రభుత్వం ఇటీవల పాకిస్తాన్ టెర్రరిస్టుపై చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో వీరోచితంగా పోరాడిన సైనికులకు గౌరవ వందనం అందించే అంశంగా నిర్వహించబడింది. ఈ అవార్డు వచ్చే నెలలో ప్రధానం జెయ్యనున్నట్లు అంజి ఆకొండి తెలియజేశారు జాతీయ స్థాయిలో జరిగిన ఈ ఆన్లైన్ పోటీలో సుమారు 300 మంది ఆర్టిస్టులు పాల్గొనగా నారాయణమూర్తికి ఈ అవార్డు దక్కడంపై ప్రధానోపాధ్యాయులు,, సిబ్బంది, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.



## రిటైర్డ్ ప్రిన్సిపల్ పున్నయ్యకు మాతృ వియోగం



**మందస, జులై 19(వార్త):** మందస మండలంలోని మఖరజోల గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రిన్సిపల్ మజ్జి పున్నయ్యకు మాతృ వియోగం కలిగింది. ఆయన మాతృమూర్తి మజ్జి లక్ష్మీదేవి మరణించారు. లక్ష్మీదేవి భర్త స్వర్గీయ మజ్జి అప్పన్న కూడా ఉపాధ్యాయులే. లక్ష్మీదేవికి కుమారులు పున్నయ్య, ధర్మారావు, కుమార్తె ప్రభావతి ఉన్నారు. పున్నయ్య సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారు. అదేవిధంగా ధర్మారావుకు న్యాయవాదిగా మంచి పేరుంది. దాదాపు శతాధిక వృద్ధురాలైన లక్ష్మీదేవి తన వారసులతో ఉమ్మడి కుటుంబాన్ని చూశారు. ఆమె కుటుంబాన్ని మంచి పేరు ఉండడంతో పలువురు నాయకులు, పెద్దలు లక్ష్మీదేవి కుటుంబానికి సంతాపం తెలిపారు. పున్నయ్య, ధర్మారావుకు సానుభూతి తెలిపారు.

## పోలీసులు.. ప్రజల స్నేహితులు

**మందస, జులై 19(వార్త):** పోలీసులు ప్రజలకు స్నేహితులు వంటివారని, ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలని మందస ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ అన్నారు. నల్లబొడ్లూరులో పల్లెనిద్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు నిత్యం సేవలందించడమే పోలీసుల లక్ష్యమన్నారు. గ్రామాల్లో శాంతిభద్రతలే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. వివాదాలు వద్దని, చట్టబద్ధంగా నడుచుకోవాలని హితవు పలికారు. ఏమైనా సమస్యలుంటే మందస పోలీసు స్టేషన్ కు కానీ, తనను కానీ సంప్రదించాలని, లేదా 122కు ఫోన్ చేయాలని సూచించారు. మహిళలను గౌరవించాలన్నారు. సైబర్ క్రైంపై నిత్యం అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఆయనతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# పేదవాడి కళ్లల్లో ఆనందానికే చంద్రబాబు తపన

**-ఎమ్మెల్యే కూన రవికుమార్**

**ఆమదాలవలస, జులై 19(వార్త):** ఆమదాలవలస మున్సిపాలిటీ 15వ వార్డ్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని శనివారం ఎమ్మెల్యే కూన రవి కుమార్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రతి పేదవాడి కళ్లల్లో ఆనందం చూడడం కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు పని చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ ముఖ్య నాయకులు మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ తమ్మినేని గీత విద్యా సాగర్, పిఎసిఎస్ చైర్మన్ మాధవి, బోయిన సునీత, బోర గోవింద్, టీడీపీ మున్సిపాలిటీ అధ్యక్షులు సంపతి రావు మురళి, అన్నేపు సత్యం, పాతిన రమణ, ఇతర టీడీపీ నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు యువత, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.



# మెగాస్టార్ జన్మదిన వేడుకల పోస్టర్ ఆవిష్కరణ



**శ్రీకాకుళం, జులై 19(వార్త):** మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్స వేడుకలు సందర్భంగా ఆగష్టు 15 నుంచి 22 వరకూ నిర్వహిస్తున్న వారోత్సవాల పోస్టర్ ను శ్రీకాకుళంలోని శ్రీ ఫంక్షన్ హాల్ లో శనివారం అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను ఆవిష్కరించారు. శ్రీకాకుళం జిల్లా చిరంజీవి యువత ఆద్వర్యంలో మెగా ఫ్యామిలీ అభిమానుల సమక్షంలో వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఆగష్టు 15 నుంచి 22 వరకూ వారం రోజుల పాటు జరిగే సేవా కార్యక్రమాల షెడ్యూల్ ను పోస్టర్ రూపంలో విడుదల చేసారు. ఈ సందర్భంగా తైక్వాండో శ్రీను మాట్లాడుతూ వారోత్సవాలలో భాగంగా ఆగష్టు 15న మొక్కలు నాటే కార్యక్రమం, 16న నేత్రదానంపై అవగాహన ,ఉచిత కంటి పరీక్షలు ,17న మెగా డ్యాన్స్ పోటీలు,18న మెగా రక్తధాన శిబిరం,19న అన్నప్రసాద వితరణ,20న ప్రభుత్వ ఆసుపత్రిలో రొట్టెలు,పండ్లు పంపిణీ, 21న ఆలయాలలో ప్రత్యేక పూజలు ,ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవయవదానంపై అవగాహన సదస్సు 22న స్టాలిన్ సినిమా రీ రిలీజ్ సంభరాలు,థియేటర్ వద్ద కేక్ కటింగ్ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లుగా పేర్కొన్నారు. ప్రతి ఏడాది మెగాస్టార్ జన్మదినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఈ ఏడాది కూడా తమ అభిమాన నటుడు చిరంజీవి జన్మదినోత్సవం సందర్భంగా వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాలలో మెగా అభిమానులంతా కూడా ఉత్సాహంగా పాల్గొని జయప్రధం చేయాలని తైక్వాండో శ్రీను కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర చిరంజీవి యువత నాయకుడు వైశ్యరాజు మోహన్ , ఈవెంట్స్ ఆర్గనైజర్ సాయిబాబా ,రామ్ చరణ్ యువ శక్తి జిల్లా అధ్యక్షులు మజ్జి గౌతమ్ , ఆలిండియా అల్లు అర్జున్ ఫ్యాన్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షుడు పుక్కళ్ళ నవీన్ , కెల్ల గిరి, జిల్లా పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం నాయకులు చంటి, సాయిధరమ్ తేజ్ యువత అధ్యక్షుడు జోగిపాటి వంశీ, జిల్లా వరుణ్ తేజ అభిమాన సంఘ అధ్యక్షుడు శీర రాజు, మెగా ఫ్యామిలీ అభిమానులు బాబా,అబ్బాస్ , ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

### 17న మెగా డ్యాన్స్ పోటీలు

మెగా స్టార్ చిరంజీవి జన్మదినోత్సవం సందర్భంగా ఈ నెల ఆగష్టు 15 నుంచి 22 వరకూ కార్యక్రమాలను నిర్వహించడంలో భాగంగా 17న మెగా డ్యాన్స్ పోటీలు నిర్వహించనున్నారు. అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను ఆద్వర్యంలో మెగా డ్యాన్స్ పోటీలకి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ గా సిహెచ్.సాయిబాబా వ్యవహరించనున్నారు. శ్రీకాకుళం నగరంలోని శ్రీ ఫంక్షన్ హాల్ వేదికగా ఈ పోటీలు జరుగనుండగా మెగా అభిమానులు అంతా కూడా పాల్గొని విజయవంతం చేయాలని శ్రీకాకుళం జిల్లా చిరంజీవి యువత ప్రతినిధులు కోరారు.

# వైభవంగా మందస హైస్కూల్ 125 వసంతాల వేడుకలు



**మందస, జులై 19(వార్త):** మందస పట్టణంలోని శ్రీ రాజా శ్రీనివాస స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 125వసంతాల వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలు రెండు రోజుల పాటు జరుగుతాయి. చారిత్రక పాఠశాల శిధిల భవనాలకు పూర్వ వైభవాన్ని త పూర్వ విద్యార్థుల తీసుకు వచ్చారు. పలాస శాసనసభ్యురాలు గౌతు శిరీష చేతుల మీద మందస ఉన్నత పాఠశాల ఐకాన్ భవనం ప్రారంభం జరిగింది. 125 వసంతాల సంబరాల్లో తాను పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని పలాస నియోజకవర్గ శాసనసభ్యురాలు గౌతు శిరీష అన్నారు. 125 సంవత్సరాల పురాతన రాజుల కాలం నాటి శిథిల భవనాన్ని పాఠశాల పూర్వ విద్యార్థులు తమ ఔదార్యంతో మరల పునర్వైభవాన్ని సంతరించుకుందని, సుమారు రెండేళ్ల పాటు పూర్వ విద్యార్థులు అందరి కృషితో తమ కృతజ్ఞతను సగర్వంగా చాటుకున్నారని ఎమ్మెల్యే పూర్వ విద్యార్థులను కృషిని అభినందించారు. ఇతంటి కార్యక్రమంలో తాను భాగస్వామ్యం అయినందుకు గర్వపడుతున్నానని ఆమె అన్నారు. మాజీ మంత్రి గౌతు శ్యాంసుందర శివాజీ మాట్లాడుతూ ఇక్కడే మా నాన్న గౌతు లచ్చన్న కూడా చదువుకున్నారని, అటువంటి పాఠశాల సంబరాలలో తానూ భాగస్వామ్యం అవ్వడం తన అదృష్టమని అన్నారు. మంజుష సంస్థానం రాజావారి ముని మనవడు శ్రీ రాజా విశాల్ సింగ్ మాట్లాడుతూ తమ కుటుంబం నెలకొల్పిన పాఠశాలలో ఈ రోజు తాను కూడా భాగస్వామ్యం అవ్వడం తమ తాతలు తండ్రులు చేసిన గొప్పపనులు నేనుకూడా కళ్ళారా చూడడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. ఇటువటి కార్యక్రమాలు రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి మన ప్రజలకోసం పాటుపడాలని తాను కోరుతు కోరుతున్నానన్నారు. మాజీ మంత్రి మజ్జి తులసీదాసు కుమార్తె మజ్జి లక్ష్మీభవాని, శ్రీకాకుళం డీఈవో తిరుమలచైతన్య మాట్లాడారు. సభకు పూర్వ విద్యారులను సమన్వయం చేసిన ఈ పాఠశాల పూర్వ విద్యార్థి ప్రొఫెసర్ పట్నాల మోహనరావుఆచారి సభకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వేదికపైన ఘనంగా సత్కరించారు. ఈ వేడుకలతో చరిత్ర కలిగిన విద్యాలయం కళకళలాడింది.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక



## ఘనంగా ఎంఈవో అప్పారావు పుట్టినరోజు వేడుకలు

**ఇచ్ఛాపురం, జులై 19(వార్త):** ఎంఈఓ అప్పారావుకు జన్మదిన శుభాకాంక్షలు ప్రయివేటు స్కూల్ అసోసియేషన్ తెలిపింది. స్వర్ణ భారతి విద్యాసంస్థలు చైర్మన్ చాట్ల తులసి దాస్ రెడ్డి, జ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ చైర్మన్ జోహార్ ఖాన్, శాంతిని కేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ చైర్మన్ డి కృష్ణమూర్తి రెడ్డి, సాయి విద్యనికేతన్ చైర్మన్ పల్లంటి చిరంజీవి, జ్యోతి, లీలా లక్ష్మి పాల్గొన్నారు.



**శ్రీకాకుళం, జులై 19(వార్త):** ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యమైకే కృషి చేయాలని జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి ఐపిఎస్., గారు పిలుపు మేరకు శనివారం శ్రీకాకుళం జిల్లా పోలీసులు జిల్లాలోని అన్ని ఎస్డిపిఓ, సర్కిల్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పోలీసులు చేపట్టారు.పోలీస్ స్టేషన్ పరిసరాలలో చెత్తాచెదారం పిచ్చి మొక్కలు తొలగించడంతో పాటు పోలీస్ స్టేషన్లను శుభ్రం చేశారు. నెలలో మూడో శనివారం ఈ కార్యక్రమాన్ని అన్ని పోలీస్ స్టేషన్లలో చేపట్టాలని ఎస్పీ గారు ఆదేశించారు. దీంతో జిల్లాలోని అన్ని సర్కిల్ , మరియు పోలీస్ స్టేషన్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా ఈ కార్యక్రమం చేపట్టారు. పోలీసు స్టేషన్లు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, కలుపు మొక్కలు తొలిగించి పచ్చని మొక్కలు నాటిరు.



# ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం

-వాడవాడలా

స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర

-పరిసరాలు పరిశుభ్రత




**పలాస, జులై 19(వార్త):** వజ్రపుకొత్తూరు మండలంలోని నగరంపల్లి జడ్పి ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు. ముందుగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసి అనంతరం విద్యార్థులచే, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. పాఠశాలలో పరిసరాలు శుభ్రం చేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి.హేమరావు ఆధ్వర్యంలో జరగగా, పిఎంసీ చైర్మన్ బి. లక్ష్మిపతి, ఉపాధ్యాయ సిబ్బంది రమణ, ఎర్రన్న, సోమేశ్వరరావు, కొయ్యల శ్రీనివాసరావు, నిర్మల, గజేంద్ర రావు, కాళిదాసు, గౌరీ నాయుడు, అప్పలరామయ్య, ఇంద్రసేన రావు, చంద్రశేఖర్, ఉత్తరకుమారి, ఉమారావు, యామిని, శ్రీదేవి, నారాయణ, విశ్వనాధం, సుజాత, నాంచారమ్మ, చిన్నారావు, సంజీవరాణి తదితరులు పాల్గొన్నారు.

**సరుబుజ్జిలి, జులై 19(వార్త):** గోనోపాడు జడ్పి ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు. ముందుగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసి అనంతరం విద్యార్థులచే, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. పాఠశాలలో పరిసరాలు శుభ్రం చేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దామోదరావు ఆధ్వర్యంలో జరగగా, ఉపాధ్యాయ సిబ్బంది లక్షణరావు సుదర్శన్ రావు ఛాయాదేవి అమరావతి మధుసూదన్ గిరిధర్ రావు తదితరులు పాల్గొన్నారు.



**ఇచ్ఛాపురం, జులై 19(వార్త):** రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సభకు స్కూల్ చైర్మన్ డి. కృష్ణ మూర్తి రెడ్డి అధ్యక్షతన వహించారు. అనంతరం మాట్లాడుతూ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్‌గా చెయ్యాలని, అలాగే మన చుట్టూ ఉన్న పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, తడి చెత్త పొడి చెత్త వేరు చెయ్యాలని, ప్రతీ రోజు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, చెట్లు నాటలని, తెలియజేసారు. అలాగే ప్లాస్టిక్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం గురించి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ మేనేజర్ కె. సి. పూరి. ఉపాధ్యాయులు సురేఖ, పద్మజ, శ్రీధర్, శాంతి, రవి, రాజ్యలక్ష్మి, ఇంటరాక్ట్ క్లబ్ ప్రెసిడెంట్ మోహన్ ప్రియ, సెక్రటరీ డి.హర్షవర్ధన్ రెడ్డి, జి.హారిక పాల్గొన్నారు.




**ఎచ్చెర్ల, జులై 19(వార్త):** రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (శ్రీకాకుళం)లో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కింద నేడు ంశ్రమదానం నిర్వహించారు. శివానీ క్యాంపస్ పరిసరాల్లో పి.యూ.సీ వాలంటీర్లు కలుపు మొక్కలు తొలగించి పరిశుభ్రత చర్యలు చేపట్టి, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే నినాదాలు చేశారు. అనంతరం వాలంటీర్లతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డైరెక్టర్ ప్రొఫెసర్ బాలాజీ, ఏఓ డాక్టర్ ముని రామకృష్ణ, డీన్ శివరామకృష్ణ, వెల్ఫేర్ డీన్ డాక్టర్ రవి గేదెల, ఫైనాన్స్ ఆఫీసర్ వాసు, క్యాంపస్-2 ఇన్చార్జి బి.సాగర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.పెద్దింటి ము కుందరావు, ప్రోగ్రాం ఆఫీసర్లు డా.బి.శ్రీధర్, ఆర్.పద్మావతి, గాయత్రీతో పాటు అధ్యాపకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.



**ఇచ్ఛాపురం, జులై 19(వార్త):** జ్ఞానభారతి స్కూల్లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పాఠశాల కార్యదర్శి సీఈవో జోహార్‌ఖాన్ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, హెడ్ మిస్ట్రెస్ రశీదా సుల్తానా మేనేజర్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యురాలు సయ్యదా సుల్తానా, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్‌ఖాన్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు. రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కళాశాల క్యాంపస్ క్లీనింగ్ ఎన్ఎస్-ఎస్ ఆధ్వర్యంలో జరిగింది.అధ్యాపకులు దుర్యోధన, సీతమ్మ, నాగేశ్వరరావు త్రిపాఠీ, సంతోష్ కుమార్ పాల్గొన్నారు.







**శ్రీకాకుళం, జులై 19(వార్త):** "స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్" లక్ష్యం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి ముందుకు రావాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పిలుపునిచ్చారు. నగరంలోని పిఎస్ఎన్ఎం స్కూల్ పరిసర ప్రాంతాల్లో శనివారం స్వచ్ఛ ఆంధ్ర %-% స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ, దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను పరిశుభ్రమైన రాష్ట్రంగా నిలబెట్టడం ముఖ్యలక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక కృషి చేస్తున్నారు. అందులో భాగంగానే ప్రతి నెల మూడో శనివారం రాష్ట్రవ్యాప్తంగా 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్'ను నిర్వహించేందుకు శ్రీకారం చుట్టారు. ఏడాది పాటు 12 నెలలకు 12 థీమ్స్‌తో ఈ కార్యక్రమాలు విస్తృతంగా జరుగనున్నాయి అన్నారు. అన్ని నివాస ప్రాంతాలు, గ్రామ పంచాయితీలు, మున్సిపాలిటీలు, పాఠశాలలు, ఆసుపత్రులు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, పరిశ్రమలు వంటి ప్రభుత్వ, ప్రైవేట్ సెక్టార్లలో పరిశుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి ఒక్కరు అంకితభావంతో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్పొరేషన్ కమిషనర్ బివిడి ప్రసాదరావు, హెల్త్ ఆఫీసర్, సచివాలయ సిబ్బంది, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546